# Teacher’s Day Celebrations at Dravidian University

తేది:05.09.2018

డా.సర్వేపల్లె రాధాక్రిష్ణ గారి జయంతి సందర్భంగా ప్రతి ఏటా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ఎమెనో భవనంలో ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారి అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుల వారు మాట్లాడుతూ...తాత్వికవేత్త, విద్యావేత్త అయిన సర్వేపల్లె రాధాక్రిష్ణ గారు ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయులని అన్నారు. ఉపాధ్యాయుల్లో ఉత్తమమైన ఉపాధ్యాయుడు, మంచి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అని మూడు రకాలుగా ఉంటారని, ఉత్తమ ఉపాధ్యాయుల కోవకు చెందిన సర్వేపల్లె రాధాక్రిష్ణ గారు, అబ్దుల్ కలామ్ గారి లాంటి వారు విజ్ఞాన కాంతిని , మంచి ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆదర్శప్రాయంగా ఉంటారని, మూడవ రకానికి చెందిన ఉపాధ్యాయులు ఉద్యోగరీత్యా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఉంటారే తప్ప వీరు ఆదర్శప్రాయులు కారని వివరించారు. అనంతరం డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య నారాయణప్ప, డీన్లు ఆచార్య లోకనాథరెడ్డి, ఆచార్య శ్రీనివాసకుమార్, ఆచార్య కనకరత్నంలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్సిటీ టిపిటి విద్యార్థి జయకోటి, సోషల్ వర్క్ విద్యార్థి శివరామ్‌లు ఉపాధ్యాయుల దినోత్సవంపై చేసిన ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయదినోత్సవ
శుభాకాంక్షలు

